రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## రాహుల్‌గాంధీ యాత్రను విజయవంతం చేయండి : జీవన్ గౌడ్

**శంషాబాద్ అక్టోబర్30,ప్రభాతవార్త :** దేశ సమైక్యత కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రను విజయవంతం చేయాలని చిన్న గోల్కొండ సహకార సంఘం పాలకవర్గ సభ్యుడు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు కమ్మదనం జీవన్ గౌడ్ పిలుపునిచ్చారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చరిత్రలో ఎవరు చేపట్టని విధంగా పాదయాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ యాత్ర రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో ప్రవేశిస్తున్న సందర్భంగా పాలమాకుల గ్రామం వద్ద భారీ స్వాగతం పలకాలని ఆయన సూచించారు. భారతదేశాన్ని సమైక్యంగా ఉంచాలని కుల మత వర్గ విభేదాలతో విడదీయవద్దని ప్రజల్లో చైతన్యం కల్పించడం కోసం ఆయన చేపట్టిన యాత్ర అనితర సాధ్యమని జీవన్ గౌడ్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రకు రోజురోజుకు అనూహ్య స్పందన లభిస్తుందని రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి తీరుతుందని తెలంగాణలో కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. శంషాబాద్‌లో ఆయనకు అడుగుడుగునా ఘన స్వాగతం లభించనున్నదని పాదయాత్రలో పరిసరాల మండలాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## వాకర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఈశ్వర్ ఎన్నిక



గురుకుల్‌లో ఎన్నికైన వాకర్ అసోసియేషన్ కార్యవర్గం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కడప ఈశ్వర్ ఎన్నిక అయ్యారు. గురుకుల్‌లో ఆదివారం వాకర్స్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాకర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఈశ్వర్ ఎన్నిక కాగా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అత్తర్, ఉపాధ్యక్షులుగా మేఘనాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంకం సురేశ్‌కుమార్ యాద వ్, సహాయ కార్యదర్శిగా బాబు, కోశాధికారిగా గట్టయ్య, ముఖ్య సలహాదారులుగా మంగు శ్రీనివాస్ రావు, శంకర్, కార్యవర్గసభ్యులుగా యశ్పాల్‌జీ, వీరేందర్, సార రాజు, గోదా సురేశ్‌యాదవ్‌లు ఎన్నిక అయ్యారు.

# భక్తుల కొంగు బంగారం..

# అనంత పద్మనాభుడు

### ప్రకృతి ఒడిలో కొలువై ఉన్న దేవుడు

### అనంతగిరి టూ..కాశీ మార్గం



గర్భ గుడిలో కొలువైన శ్రీ అనంత పద్మనాభుడు

**వికారాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** అహ్లాదం..ఆరోగ్యానికి పెట్టింది పేరు అనంతగిరి అటవీ ప్రాంతం. ఇక్కడి ప్రకృతీ సోయగాలు పర్యాటకుల ఎ ముగ్దుల ఎ చేస్తాయి. తెలంగాణ ఊటీగా పేరొందిన అనంతగిరి అటవీ ప్రాంతం ఇక్కడి ప్రజలకు ప్రకృతీ ప్రసాదించిన వరం. అనంతగిరి అటవీ ప్రాంతంలో కాసేపు తిరిగితే చాలు.. రోగ బాధలు సైతం ధరిచేరవు. అనంతగిరిలో ఉన్న ప్రతి చెట్టు ఓ ఔషధ గుణం కలది. అందుకే ఈ ప్రాంతానికి ఓనాుడి ఉంది. అనంతగిరి కా హవా...లాకో మరీంజోంకా దవా...అంటే లక్ష రోగాలకు అనంతగిరినుంచి వీచే గాలి ఓ మందులా పని చేస్తుందని నాుడి ఉంది. అంతటి ప్రశాంత వాతావరణం, ఔషధ గుణం..అహ్లాద భరితమైన వాతావరణం అనంతగిరిలో లభిస్తుంది. ఇంతటి ప్రకృతీ సౌందర్యం ఉన్న ప్రాంతంలో శ్రీ అనంత పద్మనాభ స్వామి కొలువై ఉన్నాడు. ఈ ఆలయానికి 1300 ఏండ్ల చరిత్ర ఉంది. అందుకే ఈ ప్రాంతానికి పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ నగరానికి కేవలం 70 కిలోమీటర్ల దూరంలో అనంతగిరి ప్రాంతం ఉండటంతో శని, ఆదివారాలు, సెలవు దినాల్లో, జాతర ఉత్సవాల సమయాల్లో పర్యాటకులు, భక్తులతో కిటకిట లాడుతుంది.

**ఆలయ ప్రాశస్త్యం**

అనంతగిరి అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయానికి 1300 ఏండ్ల చరిత్ర ఉంది. కొన్ని వేల సంవత్సరాలకు పూర్వము మృకండు తనయుడైన మార్కండేయుడు శివ సాక్షాత్కారం అనంతరం పూర్ణాయుష్కుడవుతారు. బ్రహ్మదేవుని ఆరాదించి, బ్రహ్మ ఆదేశా ఎసారం భూమండలంలోని భరత ఖండమైన ఆది శేషుని పుచ్ఛ భాగం అనబడు అనంతగిరిలో నిర్విఘ్నంగా తపస్సు ఆచరించమని చెబుతాడు. బ్రహ్మ ఆదేశా ఎసారం మార్కండేయుడు అనంతగిరిలోని ఓ గుహలో తపస్సు ఆచరించి శ్రీ మహా విష్ణువు దర్శనం పొందుతాడు. ఏం వరం కావాలో కోరుకో అని విష్ణువు అడుగగా...శ్రీ అనంత పద్మనాభునిగా సాలగ్రామ రూపంలో నిలబడి స్వయంభూగా వెలయాలని వరం కోరుతాడు. మార్కండేయుని కోరిక మేరకు శ్రీ అనంత పద్మనాభ స్వామిగా సాలగ్రామ రూపంలో స్వయంభూగా స్వామి ఇక్కడ వారు వెలిశారు. మార్కండేయ రుషీ తపస్సు చేసిన గుహ ఇప్పటికీ చరిత్రకు ఆనవాళ్ళుగా అగుపిస్తుంది.

**అనంతగిరి నుంచి కాశీ వరకు గుహ మార్గం...!**

మార్కండేయుని కోరిక మేరకు అనంతగిరిలో వెలిసిన శ్రీ అనంత పద్మనాభునికి మార్కండేయ రుషీ నిత్య పూజలు చేస్తూ ఆరాదించేవారు. మార్కండేయుని పూజలో విశేషముగా చెప్పుకోదగినది ప్రతినిత్యం గుహ మార్గంలో కాశీ వెళ్ళి గంగానది నీళ్ళు తెచ్చి జలాభిషేకం చేసేవాడని చరిత్ర చెబుతుంది. ఈ సంఘటనకు ఆనవాళ్ళుగా స్వామి వారి గర్భగుడిలో కాశీ గుహ మార్గం దర్శన మిస్తుంది. ఆ గుహలోకి కోతులు, ఇతర జంతువులు వెళ్ళి మృతి చెందుతుండటంతో ఆ గుహమార్గాన్ని ఆలయ అధికారులు మూసి వేశారు. మానవాతీత శక్తులు గలవారే ఈ మార్గంగా గుండాకాశీ వెళ్ళివస్తారని, అ్యలకు సాద్యం కాదని ఆలయ అర్చుకులు చెబు తున్నారు.

**మూసీ నది జన్మస్థలం అనంతగిరిలోనే..**

కృష్ణా నది ఉపనది గా పిలువబడే మూసీ నది జన్మస్థలం అనంత గిరియే. ఆలయ కోనేటి ఆవరణలో మూసీ నది జన్మించింది. మూసీ నది పుట్టుకకు సైతం ఆలయ చరిత్రతో ముడిపడి ఉంది. పూర్వం ముచుకుందుడు అనే రాజర్షి రాక్షసులతో అనేక సంవత్సరాలు యుద్ధము చేసి విజయం సాధిస్తాడు. స్వర్గలోకాధిపతియైన దేవేంద్రుని కొలిచి..భూలోకములో తన అలసట తీర్చుకొ ఎటకు, సుఖ నిద్ర పొందుటకు ప్రశాంత స్థలము తెలుపుమని కోరుతాడు. తన నిద్రాభంగం చేస్తే తీక్షణ చూపులతో భస్మం కావాలని వరం కోరుతాడు.



విద్యుత్ దీపాలంకరణలో వెలుగుతున్న ఆలయం

అనంతగిరి క్షేత్రము నీ సుఖ నిద్రకు అ ఎకూలమని, నిద్రా భంగం చేస్తే తీక్షణ చూపులకు భస్మం అవుతారని వరం ఇస్తాడు దేవేంద్రుడు. దేవేంద్రుని సూచన మేరకు అనంతగిరిలోని ఓ గుహలో ముచుకుందుడు నిద్రకుపక్రమిస్తాడు. ఇదిలా ఉండగా ద్వాపర యుగంలో శ్రీకృష్ణునిగా అవతరించిన శ్రీ మహా విష్ణువు ద్వారకానగరాన్ని పాలిస్తుండగా, కాలయవ్వ ఎడు అనే రాక్షసుడు వర గర్వముతో ద్వారక నగరంపై దండెత్తి యాదవ సైన్యాన్ని నాశనం చేస్తాడు. శ్రీకృష్ణ బలరామ కృష్ణులు కాలయవ్వ ఎడికి భయపడినట్లు నటించి అనంతగిరి లో ముచుకుందుడు నిద్రిస్తున్న గుహలోకి ప్రవేశిస్తారు. ముచుకుందుడిపై బలరామ కృష్ణుల వస్త్రాలు వేసి గుహలో ఓ చోట దాక్కుంటారు. ఇది గమనించని కాలయవ్వ ఎడు ముచుకుందుడే బల రామ కృష్ణులని భావించి వస్త్రాన్ని తొలగించి ముచుకుందుని కి నిద్రాభంగం చేస్తాడు. ఆగ్రహించిన ముచుకుందుడు తీక్షణ చూపు లతో కాలయవ్వ ఎడిని భస్మం చేస్తాడు. వెంటనే బలరామ కృష్ణులు ముచుకుందునికి దర్శనమిస్తారు. ముచుకుందుడు తన్మయత్వం పొంది బలరామ కృష్ణుల పాదాలు కడిగి సాక్షాత్కారం పొందుతాడు. బలరామ కృష్ణుల కాళ్ళు కడిగిన నీళ్ళే ముచుకుందా నదిగా జన్మిం చింది. కాల క్రమేణా ముచుకుందా నది...మూసీ నదిగా పిలువ బడుతుంది.

**కార్తీక మాస పెద్ద జాతరకు ముస్తాబైన స్వామి వారు**

వందల ఏండ్ల చరిత్ర ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి జాతర ఉత్సవాలు ప్రతియేటా రెండు మార్లు నిర్వహిస్తారు. ఆషాడ శుద్ధ ఏకాదశి, కార్తీక శుద్ధ పౌర్ణమి రోజున చిన్న జాతర, పెద్ద జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ జాతర ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలివస్తారు. ఆలయ కోనేటిలో పుణ్య స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. కార్తీక మాస పెద్ద జాతర ఉత్సవాలు నవంబర్ 3వ తేదీ నుంచి ప్రారంభమ వుతాయని ఆలయ అధికారులు తెలిపారు. 3వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు ధ్వజారోహణం, పుణ్యాహవాచనంతో జాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ అర్చకులు పేర్కొ న్నారు. 4 న ఏకాదశి పూజా కార్యక్రమాలు, 5వ తేదీ రాత్రి 7 గంటలకు తులసీ కళ్యాణం నిర్వహించినట్లు తెలిపారు. 8వ తేదీ మంగళవారం పౌర్ణమి రోజు చంద్రగ్రహణము సందర్భముగా స్వామి వారి దర్శనము ఉదయం 10 గంటల వరకు మాత్రమే ఉంటుందని, గ్రహణ సమయంలో ఆలయము మూసివేయ బడుతుందని, ఆలయ శుద్ధి తర్వాత రాత్రి 10 గంటలకు స్వామి వారి రథోత్సవము నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. భక్తులకు స్వామి వారి పునః దర్శనము 9వ తేదీ బుధవారము ఉదయం 7 గంటల నుంచి కల్పిం చ ఎన్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటలకు గరుడ వాహనసేవ, 10వ తేదీ ఉదయం 11 గంటలకు ముత్యాల పందిరి సేవ, 11వ తేదీ ఉదయం 11 గంటలకు గజ వాహన సేవ, 18వ తేదీ ఉదయం 11 గంటలకు చక్రతీర్థంతో స్వామివారి జాతర ఉత్సవాలు ముగింపు అవుతాయని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు జాతర ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు కోరారు.



వెంకట్‌కు అవార్డు పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

## బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు వెంకట్ ఎంపిక

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు 2022 సంవత్సరానికి కుల్కచర్ల మండలానికి చెందిన తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి ఎంపిటిసి కొస్గి వెంకట్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ ప్రకటించింది. అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ ,బిఎస్ఎ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధా కృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని బహున సాహిత్య అకాడమి జాతీయ కార్యలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్లా రాధా కృష్ణ మాట్లాడుతూ....ఎస్‌సి,ఎస్‌టి ,బిసి మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు సంఘసేవకులకు రచయితలకు, కవులకు మరియు స్వచ్చంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం నవంబర్ 13న దేశ రాజదాని న్యూ ఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 3వ.నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. ఆల్ ఇండియాలోని 26 రాష్ట్రాల నుండి సుమారుగా 2000మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్‌కి హారవుతారని తెలియజేశారు. ఈ అవార్డు లెటర్‌ను అందజేసిన వారిలో బిఎస్‌ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం.గౌతమ్,రాష్ట్ర కో ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు,ఉన్నారు.

## ఛలో భారత్ జోడో యాత్రకు తరలివెళదాం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ పి, నర్సింహరెడ్డి



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న వికారాబాద్ జిల్లా సెక్రెటరీ నర్సింహరెడ్డి

**కోట్‌పల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త;** రాహుల్ గాంధీ జోడో యాత్రకు తరలి వెళ్ళి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా సెక్రెటరీ పి.నర్సింహరెడ్డి అన్నారు. ఆదివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో జోడోయాత్ర వాలీపోస్టర్ విడుదల చేసి అయన మాట్లాడారు. వచ్చే ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాహుల్ గాంధీ జోడోయాత్ర ద్వారా ప్రజల సమస్యలను అడగి తెలుసుకుంటున్నారన్నారు. పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. కాంగ్రెస్ హయంలో ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇల్లు, మంజురు చేయడం జరిగిందన్నారు. జాతీయ ఉపాధిహామి పథకం, పేదలకు కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం కోసం పేదలకు ఆరోగ్య శ్రీ,వంటి పథకం తీసుకోచ్చి ఎంతో మంది పేదలకు మేలు చేకుర్చిన ప్రభుత్వం అని అయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్టని ఏర్పాటు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.రాహుల్ గాంధీ జోడో యాత్రకు వికారాబాద్ నియోజక వర్గం నుండి వేలాదిగా తరలి వేళ్ళి విజయంతం చేయాలన్నారు. ద్వేషం వద్దు దేశం ముద్దు వివక్షతను వీడు ప్రేమను పంచు అన్నారు. త్యాగాలను స్మరించుకుందాం తెలంగాణను కాపాడుదాం అని సమనత్వం సాధికారత ఇదే భారత్ జోడో లక్ష్యం అన్నారు. దోపిడి దొరల తెలంగాణ కాదు, సమానత్వంతో కూడిన తెలంగాణ ముద్దు అన్నారు. రాబోయో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు పేర్కొన్నారు, కాంగ్రెస్ యువ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఖాజా, దుర్గంచెర్వు పాండు,సంగయ్యచారీ, మందల రాజు, విలాష్‌రెడ్డి పాల్గోన్నారు.

## ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై కేసీఆర్ మాట్లాడటం హాస్యాస్పదం

### టీపీసీసీ ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్

**తాండూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త :** ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై సీఎం కేసీఆర్ మాట్లాడటం హస్యాస్పదంగా ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నల్గొండ జిల్లా చండూరులో నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో రాష్ట్రంలో కొనసాగుతున్న బీజేపీ పార్టీ బలవంతపు ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై సీఎం కేసీఆర్ మాట్లాడటాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షులు రమేష్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని అమ్మకుండా.. బీజేపీ చేస్తున్న బలవంతపు కొనుగోలుకు లొంగకుండా రూ.100కోట్లు తృణప్రాయంగా తిరస్కరించిన నలుగురు ఎమ్మెల్యేలను ఆకాశమంత ఎత్తుకు ఎత్తిన కేసీఆర్ ఆ నలుగురు ఎమ్మెల్యేలలో కాంగ్రెస్ పార్టీ భీఫాం మీద గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేలను టిఆర్ఎస్‌లో చేర్చుకున్నప్పుడు మీ ఆత్మగౌరవం ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యేలను ఎన్ని కోట్లు పెట్టి కొన్నారో చెప్పాలని అన్నారు. అందులో ఒక ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వలేదా అని ప్రశ్నించారు. అప్పుడు మీ చిత్త శుద్ధి ఎక్కడికి పోయిందని అన్నారు. అప్పుడు ఒక్క ఎమ్మెల్యేకు టిఆర్ఎస్ పార్టీ రూ.30కోట్లు ఇచ్చి కొన్నారని ఆరోపించారు. ఇప్పుడు బీజేపీ అదే ఎమ్మెల్యేలకు రూ. 100కోట్లు ఇచ్చి కొనడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఒక్క సారీ అమ్ముడు పోయాక మళ్ళీ మళ్ళీ అమ్ముడు పోకుండా ఉంటారా అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు వింటుంటే దయ్యాలు వేదాలు చదువుతున్నట్లు ఉందన్నారు. కేసీఆర్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఉంటే.. కాంగ్రెస్ పార్టీ భీ ఫామ్‌పై గెలిచి టిఆర్ఎస్‌లో చేరిన 12మంది ఎమ్మెల్యేలను రాజీనామ చేయించి ఉప ఎన్నికల్లో గెలిపించుకోవాలని సవాల్ చేశారు. తాండూరు ఎమ్మెల్యే గురించి గొప్పగా చెప్పాల్సిన అవసరం లేదని ఆయన మొదటి నుండి వివాదాలకు కేర్‌ఆఫ్ అడ్రస్‌గా ఉన్నారని రమేష్ విమర్శించారు.

## నడక,యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : మాజీ ఎమ్మెల్యే

**కొడంగల్,అక్టోబర్ 30ప్రభాతవార్త :** ప్రతి రోజు వేకువజామున నడక,యోగ,వ్యాయమం చేయడం ద్వారా 90శాతం రోగాలు దరిచేరక పోవడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్ఆర్ఐ హరిప్రసాద్ వశిష్ట అద్వర్యంలో పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అక్కడి నుంచి బొంరాస్‌పేట్ మండలంలోని నాగిరెడ్డిపల్లి పరమేశ్వరుని గుట్ట వరకు 10 కిలోమీటర్ల నడక కార్యక్రమానికి ఆయన జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు నడక,పరుగు,యోగాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గాను ఎన్ఆర్ఐతో పాటు పలు స్వచ్ఛంధ సంస్థలు నడక కార్యక్రమాన్ని ప్రారంబించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నడకతో ఆరోగ్యం,ఆయుష్షు, ఆహ్లాదం, మనశ్శాంతి లభిస్తుందన్నారు. సమాజంలో ప్రతి ఒక రు ఆరోగ్యంగా ఉండాలంటే నడక,పరుగు, యోగాతోనే సాద్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,పీఏసీఎస్ అద్యక్షులు శివకుమార్‌గుప్త,విశ్రాంత ఉపాధ్యాయురాలు శీలాదేవి,లయన్స్‌క్లబ్ సభ్యులు లోకుర్తి జయతీర్థాచారీ, అశోక్‌కుమార్ కులకర్ణి,కేవీ.రాజేందర్,శ్రీహరి వశిష్ట,ఆధ్యాత్మిక సేవా సమితి సభ్యులు డాక్టర్ హీరాలాల్,బాధ్యత సేవా సమితి సంస్థ ప్రతినిధి మురారి వశిష్టలతో పాటు వాకింగ్ టీం సభ్యులు కే.నారాయణ,హకీంబాల్‌రాజ్,బాకారం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



నడక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

# భారత్ జోడో యాత్రకు భారీగా వచ్చిన జనం

- వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో రాహుల్‌కు ఘన స్వాగతం
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీసులు
- ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు



సభకు హాజరైన ప్రజలు



రాత్రి బసకు ఏర్పాటు చేసిన షెడ్లు

**షాద్‌నగర్, అక్టోబర్ 30, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కాన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన పాదయాత్ర రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోకి ప్రవేశించనుండటంతో షాద్‌నగర్ బైపాస్‌లోని వై జంక్షన్ వద్ద నియోజకవర్గ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్రకు ఘన స్వాగతం పలకడానికి కాంగ్రెస్ నాయకులు సర్వం సిద్ధం చేశారు. ఈ సభను రంగారెడ్డిజిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గంతో పాటు మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్, చేవేళ్ళ, పరిగిలతో పాటు వికారాబాద్, తాండూరు నియోజకవర్గాలను నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేపట్టారు. దీంతో సభ ప్రాంగణానికి సుమారుగా 40వేలకు పైగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వచ్చారు. రాహుల్ గాంధీ పాదయాత్ర కోసం గత వారం రోజులుగా వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గంలో బ్లాక్ కాంగ్రెస్, మండల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, మహిళ నాయకురాలు ఇలా కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీలు నాయకులు యాత్రను విజయవంతం చేయడానికి ఏర్పాట్లు చేశారు.

**ఆకట్టుకుంటున్న కళాకారులు**

రాహుల్ గాంధీ పాదయాత్రలో భాగంగా షాద్‌నగర్ వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సభస్థలీ వద్ద కళాకారులు తమ ఆటపాటలతో చూపరులను ఆకట్టుకున్నారు. డప్పు వాయిద్యాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు చేస్తు పడుతున్న పాటలు కాంగ్రెస్ శ్రేణుల్లో జోరును పెంచాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధి విధాలపై కళాకారులు చక్కగా పాటలు పడుతూ నృత్యాలతో ఆలరించారు.

**కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీసులు**

రాహుల్ గాంధీ పాదయాత్రకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ఎక్కడ ఎలాంటి అవంఛనీయమైన సంఘటలు జరగకుండా అడుగడుగున పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఇతర నియోజకవర్గాల నుంచి వచ్చే ప్రజలకు సభస్థలానికి వెళ్లే మార్గాలను చూపిస్తు వారికి సహాయ హకారాలు అందించారు. అదేవిధంగా జోడో యాత్ర వెంటే వచ్చే డాగ్‌స్క్వాడ్స్, బాంబ్ స్క్వాడ్స్‌లు సభస్థలాన్ని అడుగడుగున పరిశీలించారు.



పాటలు పాడుతున్న కళాకారులు

**ఘన స్వాగతం పలకడానికి భారీ ఏర్పాట్లు**

**షాద్‌నగర్, అక్టోబర్ 30, (ప్రభాతవార్త) :** దేశ ఐక్యత కోసం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రకు షాద్‌నగర్ నియోజకవర్గంలో ఘన స్వాగతం పలికేందుకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశామని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె మోహన్ తెలిపారు. రాహుల్ గాంధీకి స్వాగతం పలికేం దుకు సభ స్థలీకి భారీగా చేరుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు. పాతజాతీయ రహదారి వెంట డీజేలతో ఊరేగింపుగా తరలి సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అందె మోహన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో, దేశంలో నెలకొన్న సమస్యలపై పోరాడేందుకు రాహుల్ గాంధీ సాహోపేతమైన యాత్ర చేపట్టారని ఆయన యాత్రకు మద్దతు తెలిపేందుకు షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి భారీ యూత్ కాంగ్రెస్ సభ్యులు హాజరవుతున్నారని అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో భారీ సభ ఏర్పాటు చేస్తున్నామని, నియోజకవర్గంలో రాహుల్ గాంధీ పాదయాత్రతో పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



సభ స్థలంలో డాగ్ స్క్వాడ్స్ పరిశీలన

